జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 12, ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# తాండూర్ మున్సిపాలిటీని కైవసం చేసుకుంటాం



వివరాలు 7లో..




# ముగిసిన పోలింగ్!

- జిల్లాలో 71.82 శాతం పోలింగ్ నమోదు
- కొడంగల్ లో ఓటు హక్కు వినియోగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



చేవెళ్ల, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి): కొత్తగా ఏర్పాటైన చేవెళ్ల మున్సిపాలిటీకి నిర్వహించిన తొలి సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. మున్సిపాలిటీ కొత్తదిగా ఉండటంతో అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ సజావుగా కొనసాగింది. మొత్తం 18 వార్డుల్లో ఉదయం ప్రారంభమైన ఓటింగ్ మొదట మందగించినప్పటికీ, మధ్యాహ్నానంతరం ఊపందుకొని సాయంత్రానికి భారీగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 25,371 మంది ఓటర్లు ఉండగా, వారిలో 20,531 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మొత్తం 80.92 శాతం (సుమారు 81 శాతం) పోలింగ్ నమోదైంది. 4,840 మంది ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన 37 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణం నెలకొంది.

వివరాల8లో..



## బెంగుళూరు మార్కెట్ లోకి పౌలోమి ఎస్టేట్స్

- 8.86 ఎకరాల్లో 'పౌలోమి ఫ్లోరిక్' ప్రాజెక్ట్






## బిగ్ బ్యాంగ్ 25లో మూడు అవార్డులను గెలుచుకున్న టెంపెస్ట్

వివరాలు 5లో..

## నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యే లక్ష్యం

- అధికారులు, ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమీక్షా
- సమావేశంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్
- కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు చర్యలు
- రూ.3 కోట్ల నిధుల కేటాయింపుకు ఆదేశాలు



# సాహిత్యమే సమాజానికి చైతన్య స్ఫూర్తి: వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**సాహిత్యమే సమాజ చైతన్య స్ఫూర్తియని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు . శేరిలింగంపల్లి రచయితల సంఘం ఆధ్వర్యంలో చందానగర్ లోని సరస్వతి విద్యా మందిర్ లో శేరసం ద్వితీయ వార్షికోత్సవం,కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర గనుల శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి డి రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ హాజరై ప్రసంగించారు. సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో కవుల పాత్ర కీలకమైనదని అన్నారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీతలైన విశ్వనాథ సత్యనారాయణ, సి. నారాయణ రెడ్డి,రావూరి భరద్వాజ్ వంటి ప్రముఖులు నేటి కవులకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ఆస్తులు కూడబెట్టినా రాని మానసిక ప్రశాంతత మంచి సాహిత్య గ్రంథ పటనం ద్వారా సిద్ధిస్తుందన్నారు. తెలియని సంగతులను అక్షరం నేర్పిస్తుందని ఆయన తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కవులు,కళాకారులను ఒక వేదికపైకి తీసుకువచ్చి తెలుగు భాషా, సాహిత్యాల మనుగడకు కృషి చేస్తున్న శేరిలింగంపల్లి రచయితల సంఘం నిర్వాహకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు .అనంతరం రాష్ట్ర గనుల శాఖ విశ్రాంత డైరెక్టర్ వీడి రాజగోపాల్ ,ప్రముఖ కవి, విమర్శకులు గంటా మనోహర్ రెడ్డి ,రామకృష్ణ చంద్రమౌళి,అంజని కుమారి,టి రామస్వామి యాదవ్ లు మాట్లాడారు.. మనిషిని కదిలించేది ,నడిపించేది కవిత్వమేనని అన్నారు. కవులు అనాధికార శాసనకర్తలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇస్లామిక్ సాహితీ వేదిక అబ్దుల్ రషీద్ సంకలన కర్తగా ప్రచురించిన కవితా సంకలనాన్ని ఆవిష్కరించారు. ఈ సభా కార్యక్రమానికి శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు మోటూరి నారాయణ రావు సమన్వయ కర్తగా వ్యవహరించగా శేరసం ఉపాధ్యక్షులు జేవీ కుమార్ చేపూరి, ప్రధాన కార్యదర్శి రవీందర్ బాబు అరవా,భీమా శ్రీనివాస రావు, విశ్వనాథరెడ్డి చంద్రశేఖర్ రావులు కవి సమ్మేళనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సునీతా రెడ్డి, ప్రీతం,కట్ల చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, శేరసం కవులు డాక్టర్ రమ్య స్వరూప్,కొలచన విజయ భారతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ పరిహార దేవస్థానం వెంకటేశ్వర స్వామిరి ని దర్శించుకున్న స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గండి మైసమ్మలో గల శ్రీశ్రీశ్రీ హరిహర దేవస్థానం లి వెంకటేశ్వర స్వామిరి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి వెంకటేశ్వర స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారుఅనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఆ స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారుఅనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు... ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ బొంగునురి శ్రీనివాస్ రెడ్డి, బొంగునురి ప్రభాకర్ రెడ్డి, రామ గౌడ్, ముత్యం రెడ్డి యాదిరెడ్డి,యాదగిరి మరియు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక డివిజన్ కాంగ్రెస్ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



# కార్మిక వ్యతిరేక కేంద్ర విధానాలపై సార్వత్రిక సమ్మెకు మద్దతు ఇవ్వాలి: ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ పిలుపు




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)** బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలపై జరుగు కార్మిక జాతీయ కార్మిక సంఘాల సరస్వతిక సమ్మెను జయప్రదం చేయండి ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ పిలుపు రోడా మేస్త్రి నగర్ డివిజన్ శ్రీనివాస్ నగర్ లో సరస్వతిక సమ్మెను జయప్రదం చేయాలని ఐ ఎన్ టి యు సి ర్యాలీ ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేటు కంపెనీలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేయడానికి చూస్తుందని పేదవానికి బుక్కెడు అన్నం దొరికే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మాత్మ గాంధీ పేరు మార్చి రాంజీ పేరు పెట్టి పేదల నోటి కాడ బుక్క గుంజుకుంటున్నారని అన్నారు రైల్వే ఎల్ఐసి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి 4 భాగాలుగా విభజించి 12 గంటల పని కార్మికుల పై భారం మోపి కార్మిక వ్యతిరేక విధానం విధానంపై కార్మికులు సమర శంఖారావమై బిజెపి మోడీ ప్రభుత్వం వ్యతిరేకంగా జరుగు సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి కార్యదర్శి నడిమింటి నాగరాజు ఎం జనార్ధన్ బండారి సంగ్రమం బండి యాదగిరి నరేష్ చారి బాలాజీ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# 90వ త్రిమూర్తి శివజయంతి మహోత్సవం ఘనంగా నిర్వహణ

**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 11.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ పరిధిలోని రోడ్ నెంబర్ 4, మల్లికార్జున్ నగర్ కాలనీలో ఉన్న బ్రహ్మకుమారి రాజయోగ మెడిటేషన్ సెంటర్‌లో 90వ త్రిమూర్తి శివజయంతి మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బ్రహ్మకుమారి ఉమా ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారి జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, ప్రార్థనలు, ధ్యాన కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు, యువ నాయకుడు మల్లికార్జున్ యాదవ్ ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమంలో ఓం శాంతి కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుర్రి యాదగిరి, శేఖర్ యాదవ్, చందు యాదవ్, శ్యామ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# మెట్కానీ గూడ శ్రీ మల్లికార్జున స్వామి జాతర గోడపత్రిక ఆవిష్కరించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి)** 132 – పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాజులరామారం డివిజన్ మెట్కాని గూడ శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఈనెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న జాతర కు సంబంధించిన గోడపత్రిక ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ చేతులమీదుగా ఆవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా జాతరను పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో వీధి దీపాలతో పాటు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ ఉ ఆలయ కమిటీ అధ్యక్షులు పరుష శ్రీనివాస్ యాదవ్, కమిటీ సభ్యులు పాండు యాదవ్, మల్లేష్ యాదవ్, బాలరాజు యాదవ్, గోపాల్ యాదవ్, యాదగిరి యాదవ్, పి. సత్యనారాయణ యాదవ్, పి. నాగేష్ యాదవ్, పి. ఆంజనేయులు యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీకోన్ మోడ్యులర్ ఫ్యాక్టరీ ఇంటీరియర్ డిజైన్ స్టూడియోను ప్రారంభించిన

## - శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**శేరిలింగంపల్లి డివిజన్ లో గల నార్నె ఈస్టేట్స్ మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డీకోన్ మోడ్యులర్ ఫ్యాక్టరీ ఇంటీరియర్ డిజైన్ స్టూడియోను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కార్పొరేటర్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని,స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పది మంది యువతకు ఉపాధి కల్పించిన ందుకు డీకోన్ మోడ్యులర్ ఫ్యాక్టరీ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రోషిని,అనూప్ మీశ్రా, కయితీ కొండల్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# గండిమైసమ్మ సర్కిల్‌లో శ్రీ హరి హర క్షేత్రం ద్వితీయ బ్రహ్మోత్సవాలు:ప్రత్యేక పూజలో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో గండిమైసమ్మ సర్కిల్ లో శ్రీ శ్రీ హరి హర క్షేత్రం దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ధర్మకర్త మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం స్వామి వారులను దర్శించుకొని నియోజక వర్గ ప్రజలు సుఖ:సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో మైసిగారి శ్రీనివాస్,బగిలి మాణిక్ రెడ్డీ, పెద్ద ముత్యం రెడ్డీ, చిన్న ముత్యం రెడ్డీ, సిద్దనోల సంజీవరెడ్డి, కావాలి గణేష్, బైరీ ప్రశాంత్ గౌడ్,పరుశురాం గౌడ్,కృష్ణ ముర్తి, రంగా రావు, బోట్ల విజయ్ కుమార్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఇరావత్ కేఫ్‌ను ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని అడ్డగుట్ట ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇరావత్ కేఫ్ ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ మిత్రుల ఆధ్వర్యంలో ఈ కేఫ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఫ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలు వ్యాపార రంగంలో ముందుకు రావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. కేఫ్ మంచి సేవలు అందించి ప్రజాదరణ పొందాలని, వ్యాపారం అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## నాగమ్మ కాలనీ లో ఉన్న సమస్యను అధికారులకు విస్తరిస్తున్న జిల్లా గణేష్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ శంసిగూడా శిల్పబృందావనం వద్ద వర్షపునీరు కల్వర్టు నిర్మాణంలో భాగంగా ఆశనగర్, నాగమ్మ కాలనీ, అయోధ్య నగర్ వాసుసులు వర్షపు నీరు రావడం వల్ల కాలనీలో ముంపుకు గురవుతున్న విషయాన్ని స్థానిక శాసనసభ సభ్యులు ఆరికపుడి గాంధీ కి పిర్యాదు చేయగా వారి అదేశాలతో డీఇ మోనిక, ఏఇ యుగేందర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి తదితర అధికారులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ సమస్యను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ ఆదేశాలతో శంసిగూడా శిల్పాబృందావనం కాంపౌండ్ వాల్ అనుకోని ఉన్న నాగమ్మ కాలనీ ప్రాతంలో అధికారుతో వచ్చి సమస్యని వివరించడం జరిగినదని వారుకుడా సానుకూలంగా స్పందించి సమస్యను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళల కోసం ఏర్పాటుచేసిన భవనాన్ని ఇతరులకు కేటాయించడం అన్యాయం

**కెపిహెచ్బి ధనలక్ష్మి సెంటర్ వద్ద ధర్నా నిర్వహించిన మహిళలు**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ లోని కెపిహెచ్బి కాలనీ ధనలక్ష్మి సెంటర్లో ఉన్న డ్వాక్రా మహిళా గ్రూపుల సమావేశం కొరకు గతంలో ఏర్పాటు చేసిన భవనాన్ని ఇతరులకు కేటాయించడం చాలా అన్యాయమని, దాదాపు 100 గ్రూపులు ఆ భవనంలో డ్వాక్రా సమావేశాలు ట్రైనింగ్ సెంటర్లు నడుస్తున్న సమయంలో ఇతర కేటాయించడం వల్ల ఇక్కడున్న మహిళల లందరికీ అన్యాయం జరుగుతుందని, అందువల్ల ఆ భవనం మాకే కేటాయించాలని మహిళలు బుధవారం ధర్నా నిర్వహించారు. దానికి సంఘీభావం తెలుపుతూ ఆ సమావేశంలో బాలాజీ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు పాలొ ట్గని మహిళలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డ్వాక్రా మహిళలు సమావేశాలు ట్రైనింగ్ కార్యక్రమాలు కొరకు, కుట్టు మిషన్ ట్రైనింగ్ నిమిత్తం ఏర్పాటు చేయడమైనది అట్టి భవనాన్ని ఇతర కేటాయించడం అన్యాయమని డ్వాక్రా మహిళలకు కేటాయించాలని అధికారులను కోరారు.

# శంషాబాద్ ను గ్రేటర్ శంషాబాద్ మున్సిపల్ కార్పోరేషన్‌గా ఏర్పాటు చేయాలి

**-150 డివిజన్లతో ఏర్పాటు చేసిన జిహెచ్ఎంసిని 2 కార్పొరేషన్లుగా ఏర్పాటు చేయాలి**
**- 75 డివిజన్లో గ్రేటర్ హైదరాబాద్**
**- 75 డివిజన్లతో గ్రేటర్ శంషాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**
**-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ ను గ్రేటర్ శంషాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని పెంచడం కోసం ఇతర గ్రామాలను కలుపుకొని మూడు ముక్కలుగా విభజించి 3 కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసి పరిపాలన సౌలభ్యం కోసం అని చెప్పే రాష్ట్ర ప్రభుత్వం మల్కాజ్గిరి లో 74 డివిజన్‌లు, సైబరాబాద్ లో 76 డివిజన్‌లు పెట్టి జిహెచ్ఎంసి లో మాత్రం 150 డివిజన్‌లు ఉంచడంలోని అంతర్యమేందో ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం, ప్రజల యొక్క సౌకర్యం కోసం, పరిపాలనా సౌకర్యం కోసం అయినట్లయితే నూతనంగా 150 డివిజన్లతో రూపొందించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి 75 డివిజన్లతో గ్రేటర్ శంషాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను, శంషాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం శంషాబాద్ ప్రాంత ప్రజలకు గాని ఆయా చుట్టుపక్కల ప్రాంతాల యొక్క ప్రజలకు గాని మేలు జరగాలంటే రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు పునర్ పరిశీలించి శంషాబాద్ కేంద్రంగా గ్రేటర్ శంషాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీని కోసం అవసరమైతే అన్ని పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని పోరాటాలకు సిద్ధం కావాల్సి ఉందన్నారు.

# 29 రకాల కార్మిక చట్టాలను 4 కోడ్లుగా మార్చి మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసింది

**-సిఐటియు జిల్లా అధ్యక్షుడు రుద్ర కుమార్**
**-దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని**
**శంషాబాద్ లో జీపు జాత**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)** 29 రకాల కార్మిక చట్టాలను 4 కోడ్లుగా మార్చి మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాసిందని సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రుద్ర కుమార్ అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపల్ అంబేద్కర్ చౌరస్తాలో జీపు జాత రావడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు జాజాల రుద్ర కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈనెల 12 వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. మోడీ సర్కారు కార్మికుల పట్ల వివక్ష చూపి కార్మికులకు అనుకూలంగా ఉన్నటువంటి 29 రకాల కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చి కార్మికుల బతుకులతో ఆటలాడుకుంటున్నారని అన్నారు. ఈ కోడ్ల ఉద్దేశం కనీస వేతనం అడగకూడదు ఈఎస్ఐ, పిఎఫ్ ఇస్తే తీసుకోవాలి లేకుంటే లేదు చట్ట ప్రకారం వచ్చే బెనిఫిట్స్ అన్ని రద్దు అవుతుంది అన్నారు. పని గంటలు పెంచుతుంది సెలవు దినాలు అడిగే హక్కు లేకుండా పోతుంది పేర్కొన్నారు. యూనియన్ పెట్టుకోకూడదని నిబంధన ఉంటుంది ఒకవేళ యూనియన్ పెట్టుకుంటే కచ్చితంగా 100 మంది కార్మికులు ఉండాలని నిబంధనలు పెట్టారు. తీసివేసిన చర్చలు పెట్టి మాట్లాడే హక్కు లేకుండా పోతుంది ఇట్లా ఎన్నో రకాల నిబంధనలు పెట్టి కార్మికుల ఏ హక్కులు లేకుండా చేయటమే ఈ కోడ్ల ఉద్దేశమని ఆయన అన్నారు. అందుకోసమే మన దేశంలో అన్ని కార్మిక సంఘాలు ఏకమై ఈ యొక్క దేశవ్యాప్త సమ్మెను ప్రకటించడం జరిగిందన్నారు. అయినా ప్రభుత్వం చెవిన పెట్టకుండా కార్మికులకు వ్యతిరేకంగా పనిచేయటమే తన వంతుగా పెట్టుకుందని అన్నారు. అందుకోసం 12న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు నీరటి మల్లేష్, సిఐటియు ట్రాన్స్పోర్ట్ రంగం, జిల్లా నాయకులు కాలే రవి, బీసీ డబ్ల్యూ జిల్లా నాయకుడు స్వామి, సిఐటియు జిల్లా నాయకులు మోహన్, శంషాబాద్ సిఐటియు శ్రామిక మహిళా నాయకురాలు స్వప్న, సిఐటియు శంషాబాద్ మండల శ్రామిక నాయకురాలు లత, శంషాబాద్ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు టీఎస్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు యాదమ్మ, గోపాల్, సాగర్, సత్తయ్య, రవిల, సునీత, పద్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**- పిడటి కాలనీకి చెందిన మహిళకు 7 లక్షల రూపాయల ఎల్ఓసీని అందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ పిడటి కాలనీకి చెందిన మహమ్మద్ అఫ్జల్ కూతురుకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద 7 లక్షల రూపాయల ఎల్ఓసి పత్రాన్ని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ తో కలిసి బుధవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉండేది కానీ అది ఏ ఒక్కరికి సరిగా అందేది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరికి చేయూతనిచ్చే విధంగా ఆపదలో ఉన్న వారికి ఆదుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి గ్రామాలలో పేదవారికి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. ఇంకా ఎవరికైనా రాకుంటే విడతల వారీగా లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్, నదీమ్ పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యే లక్ష్యం

- అధికారులు, ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష
- సమావేశంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్
- కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు చర్యలు
- రూ.3 కోట్ల నిధుల కేటాయింపుకు ఆదేశాలు





**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మెరుగైన విద్య, ఆధునిక మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం బాలంరాయి లోని లీ ప్యాలెస్‌లో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులు ప్రతిభాపాటవాల్లో కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు సమానంగా రాణించేలా ఏ విధమైన చర్యలు చేపట్టాలనే అంశంపై విస్తృత చర్చ జరిగింది. అలాగే పాఠశాలలను నేటి ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక వసతులపై అధికారుల అభిప్రాయాలు సేకరించారు.

**. రూ.3 కోట్ల నిధుల కేటాయింపు**

అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారేలా అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి నియోజకవర్గంలోని విద్యా అభివృద్ధి కోసం రూ. 3 కోట్ల నిధులు కేటాయించాలని కోరగా, నిధుల విడుదలకు ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. ప్రస్తుతం ఫైల్ కలెక్టర్ వద్ద ఉన్నదని, నిధులు విడుదల కాగానే అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. పేద విద్యార్థినీ, విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా ప్రభుత్వం సంకల్పబద్ధంగా పనిచేస్తోందని, అధికారులు, ఉపాధ్యాయులు కూడా సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**. అధికారుల స్పందన**

గతంలో నియోజకవర్గంలో విద్యాభివృద్ధిపై ఇలాంటి సమీక్షలు నిర్వహించలేదని, పేద విద్యార్థుల పట్ల ఎమ్మెల్యే శ్రీగణేష్ చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని అధికారులు, ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలు పెంచేందుకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ డిప్యూటీ డీఈఓ బాలు నాయక్, ఎంఈఓలు ప్రసన్న, వీరలక్ష్మి, సంతోష్‌తో పాటు సుమారు 60 మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్లకు శాలువాలతో సన్మానం

- . మర్యాదపూర్వకంగా కలిసిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- . సేవలకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు ఘన సత్కారం





**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):**
కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును బుధవారం ఆయన నివాసంలోని క్యాంపు కార్యాలయంలో డివిజన్ల తాజా మాజీ కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. వారి పదవీకాలం ముగియడంతో ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయినపల్లి డివిజన్ మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఫతేనగర్ కార్పొరేటర్ పగడాల సతీష్ గౌడ్, బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, శిరీష బాబురావు, సబ్యా గౌసుద్దీన్, మందాడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, కార్పొరేటర్లు తమ పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధిలో వారి పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

**. జోనల్ కమిషనర్‌కు సన్మానం**

అదేవిధంగా కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కార్పొరేటర్లు శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని అభిప్రాయపడ్డారు.

# ప్రశాంతంగా ముగిసిన మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికలు 80.25 శాతం పోలింగ్ నమోదు

**మొయినాబాద్: ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికలు మంగళవారం ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 26 వార్డులు, 52 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ నిర్వహించబడింది. ఉదయం నుంచే ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం నమోదు అయిన ఓటర్లు 26,379 మంది కాగా, ఇందులో పురుషులు 13,121 మంది, మహిళలు 13,258 మంది ఉన్నారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన ప్రాథమిక గణాంకాల ప్రకారం పురుషుల పోలింగ్ శాతం 39.92, మహిళల పోలింగ్ శాతం 40.33 నమోదైంది. మొత్తం కలిపి 80.25 శాతం ఓటింగ్ నమోదవడం గమనార్హం. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎన్నికల సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించడంతో పోలింగ్ సజావుగా కొనసాగింది. అధిక శాతం ఓటింగ్ నమోదవడంతో అభ్యర్థుల భవితవ్యంపై ఉత్కంఠ నెలకొంది.




# అడ్వకేట్ రక్షణ చట్టం కోసం న్యాయవాదుల ఉద్యమం

- స్వప్న హత్య ఘటనకు నిరసనగా నిరంతర దీక్షలు
- అసెంబ్లీలో ప్రత్యేక చట్టం ప్రవేశపెట్టాలని డిమాండ్



**చేవెళ్ల, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):** న్యాయవాది స్వప్న దారుణ హత్య ఘటన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాద వర్గాల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతుండగా, అడ్వకేట్ రక్షణ చట్టం సాధనకై చేవెళ్ల న్యాయవాదులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. ఫిబ్రవరి 4, 2026న ఆరంభమైన ఈ ఉద్యమం నిరంతరాయంగా కొనసాగుతూ న్యాయవాద వృత్తి గౌరవం, భద్రత పరిరక్షణ ప్రధాన లక్ష్యాలుగా ముందుకు సాగుతోంది. ఉద్యమంలో భాగంగా కాంపాల్ చార్మి బ్యాంక్ సమీపంలో క్యాండిల్ మార్చ్ నిర్వహించగా, హైకోర్టు ఎదుట రాస్తారోకోలు చేపట్టి న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, అన్యాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయవాదులు విధులు నిర్వర్తించడం అత్యంత క్లిష్టతరంగా మారిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా న్యాయవాదులు బుధవారం నిర్వహించిన నిరసన దీక్షకు సంఘీభావం తెలిపేందుకు మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు జరిగితే శిక్షించేందుకు చట్టపరమైన రక్షణ ఉన్నప్పటికీ, న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం లేకపోవడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులు సహా అనేక సంస్థల్లో సిబ్బంది రక్షణకు అనుకూల చట్టాల ప్రస్తావనలు కనిపిస్తాయని, కోర్టు ఆఫీసర్లుగా వ్యవహరించే న్యాయవాదులకు మాత్రం చట్టబద్ధ రక్షణ లేకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తగదని వ్యాఖ్యానించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో అడ్వకేట్ రక్షణ చట్టాన్ని తక్షణం ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఆ చట్టం అమల్లోకి వచ్చే వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎన్. చంద్రశేఖర్, బి. సురేష్, వి. బాలస్వామి, జి. జనార్దన్, డి. శ్రీనివాస్, ఏ. ప్రభాకర్ రెడ్డి, ఈ. రవీందర్, కె. సుదర్శన్, సాయిరాం, శివరాంజన్ ఎం., బి. ఆనంద్, శ్రావణ్ ఎం., పూజిత, లోకేశ్వరీ దేవి, సి. హెచ్. రవీందం పాల్గొన్నారు.

# బెంగుళూరు మార్కెట్ లోకి పౌలోమి ఎస్టేట్స్

- 8.86 ఎకరాల్లో 'పౌలోమి ఫ్లోరిక్' ప్రాజెక్ట్




**బంజారాహిల్స్, ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి) :** ప్రముఖ రియల్ ఎస్టేట్, బహుళ నిర్మాణ సంస్థ మరో అడుగు ముందుకు వేస్తూ.. తమ తదుపరి ప్రాజెక్ట్ 'పౌలోమి ఫ్లోరిక్' కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో ప్రారంభించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం బంజారాహిల్స్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పౌలోమి ఎస్టేట్స్ డైరెక్టర్ ప్రశాంత్ రావు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిర్మాణ రంగంలో తమకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న పౌలోమి ఎస్టేట్స్ బెంగుళూరులో తమ సేవలందించేందుకు ముందుకు వస్తుందన్నారు. వినియోగదారులకు నాణ్యతతో కూడిన, ఎకో ఫ్రెండ్లీ గృహాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఐజిబిసి నియమాలకు కట్టుబడి, పర్యావరణహితంగా నిర్మాణాలు చేపడుతున్నారు. బెంగుళూరులో చేపట్టిన ప్రాజెక్ట్ పౌలోమి ఫ్లోరిక్ 8.86 ఎకరాల్లో విస్తరించి ఉందని, 1200 కోట్ల విలువ చేసే ఈ ప్రాజెక్ట్ లో హై రీస్ రెసిడెన్షియల్ కమ్యూనిటీలను అందిస్తున్నామన్నారు. 3 బిహెచ్ కే లతో విశాలంగా, అద్భుత ల్యాండ్ స్కాపింగ్, కాలానుగుణంగా పుష్పించే రకరకాల పూల చెట్లు, పూర్తి వెంటిలేషన్ తో నిర్మాణాలు సాగుతున్నాయన్నారు. నిర్ణిత సమయంలో నిర్మాణాలు పూర్తి చేసి వినియోగదారులకు అందించే బాధ్యత సంస్థది అన్నారు. ఈ సమావేశంలో సంజయ్ కుమార్ ఝా చీఫ్ సేల్స్ ఆఫీసర్ పౌలోమి ఎస్టేట్స్, మారుతి రావు , డేభా ప్రీతం సిన్హా లు పాల్గొన్నారు. 20 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఈ సంస్థ, సికింద్రాబాద్, మాదాపూర్, మియాపూర్‌లలో కూడా కొత్త ప్రాజెక్టులతో, 2026 నాటికి లగ్జరీ గృహనిర్మాణ రంగంలో దూసుకుపోతోందన్నారు.

# లబ్ధిదారుల ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానం

### ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రవీందర్

### మహిళల బలోపేతం కోసం పీఎం ఎఫ్ఎంఈ పథకం



**యాచారం, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :** ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ (పీఎం ఎఫ్ఎంఈ) పథకం కోసం లబ్ధిదారుల ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐకెపి ఎపిఎం రవీందర్ తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పీఎం ఎఫ్ఎంఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకంలో పుట్టగొడుగుల పెంపకం, మునక్కాయల పౌడర్, పన్నీర్, పాలకోవా, సోయామిల్క్, పాపడ్, వడియాలు, జింజర్, రోటి మేకర్, మిర్చి గిర్ని, టమాటా, చిల్లీ సాస్, గానుగ నూనె తయారీ తదితర యూనిట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు ఇప్పించడంతోపాటు అన్ని యూనిట్లకు 35 శాతం రాయితీ ఉంటుందని వివరించారు. ఆసక్తి ఉన్న మహిళా సమాఖ్య సంఘం సభ్యులు ఈనెల 14 లోపు దరఖాస్తులను మహిళ సమాఖ్య భవనం యాచారం నందు అందజేయాలని తెలిపారు.

# కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిద్దాం

### - తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షులు అంజయ్య

### - నేడు కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేద్దాం



**యాచారం, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):** ఆడ, మగ తేడా లేకుండా సమాన పనికి సమాన కూలి ప్రాతిపదికన ఎర్ర జెండా పోరాటంతో 2005లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ చట్టాన్ని తీసుకొచ్చిందని తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షులు అంజయ్య అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ఉపాధి చట్ట వ్యతి రేక విధానాలను వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేడు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని అంజయ్య విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో బుధవారం అంజయ్య మాట్లాడుతూ.. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పేదల కడుపు నింపుతుంటే కేంద్ర బిజెపి ప్రభుత్వం వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజివిక మిషన్ చట్టం తీసుకొచ్చిందన్నారు. విబిజి రామ్ చట్టాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ పేరున ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా వ్యవసాయాన్ని ప్రైవేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తుందన్నారు. రైతుల భూముల్లో రైతులే కూలీలుగా మారేలా సన్నాహాలు చేస్తుందని బిజెపి ప్రయత్నాలకు వ్యతిరేకంగా నేడు జరిగే సమ్మెలో కూలీలు, రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

# మొయినాబాద్ పోలింగ్ కేంద్రాల పరిశీలన తహసీల్దార్ గౌతమ్ కుమార్




**మొయినాబాద్: ఫిబ్రవరి 11( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ గౌతమ్ కుమార్ పరిశీలించారు. మొయినాబాద్, పెద్ద మంగళారం, అజీజ్ నగర్, హిమాయత్ నగర్, చిల్కూర్ తదితర గ్రామాల వార్డుల్లోని పోలింగ్ స్టేషన్లను సందర్శించి ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరుగుతున్నదా, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయా అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, ఎన్నికలు పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లు, ఓటర్ల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ రాజేష్, ఎన్నికల రూట్ ఆఫీసర్ అశోక్, రెవెన్యూ సిబ్బంది భాస్కర్ రెడ్డి మరియు జీపీఓలు పాల్గొన్నారు. అధికారుల సమన్వయంతో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

# శంషాబాద్ ను జిహెచ్ఎంసిలో విలీనం చేయడం శంషాబాద్ ఉనికి కోల్పోవడమే

### - ప్రభుత్వం తక్షణమే శంషాబాద్ ను జిహెచ్ఎంసిలో విలీనాన్ని ఉపసంహరించుకోవాలి

### - శంషాబాద్ ను ప్రత్యేక గ్రేటర్ శంషాబాద కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలి

### -బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొనమొల శ్రీనివాస్

### - శంషాబాద్ ను జిహెచ్ఎంసిలో విలీనం చేయడానికి వ్యతిరేకిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ ను జిహెచ్ఎంసిలో విలీనం చేయడం శంషాబాద్ ఉనికి కోల్పోవడమే అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొనమొల శ్రీనివాస్ అన్నారు. శంషాబాద్ జోన్ ను గ్రేటర్ హైదరాబాద్లో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జాతీయ రహదారిపై ప్రభుత్వ దిష్టిబొమ్మను బిఆర్ఎస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ మున్సిపాలిటీ ఈ మధ్యనే అభివృద్ధి చెందుతుందని దాన్ని పూర్తిగా అభివృద్ధి కొంటుపడే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గతంలోనూ శంషాబాద్ మున్సిపాలిటీని చార్మినార్ జోరులో కలపడం తీవ్రంగా వ్యతిరేకించే నిత్యం ధర్నాలు ఉద్యమంలో చేస్తే ప్రత్యేకంగా శంషాబాద్ జోర్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు అది చాలాదన్నట్లు శంషాబాద్ ను పూర్తిగా జిహెచ్ఎంసిల విలీనం చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. గతంలో జిహెచ్ఎంసి 150 డివిజన్లతో ఉండేదని దాన్ని పునర్వ్యవస్థీకరించి 300 డివిజన్లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇప్పుడు తాజాగా 75 డివిజన్లతో గ్రేటర్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, మరో 75 డివిజన్లతో గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తూ అదే విధంగా 150 డివిజన్లతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కొనసాగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. జిహెచ్ఎంసి లో ఉన్న 150 డివిజన్లో రెండు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. శంషాబాద్ ను కూడా 75 డివిజన్లతో కూడిన ప్రత్యేక గ్రేటర్ శంషాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇలాగే మొండి వైఖరి కొనసాగిస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు ధర్నాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరికృష్ణ, కుమ్మరి అర్జున్, మురళి గౌడ్, పవిత్ర సాగర్, దేవేందర్, శ్రీకాంత్ యాదవ్, శివ ముదిరాజ్, యాదగిరి, ఫయాజ్, సురేష్, టిల్లు, చంద్రశేఖర్ యాదవ్, అర్షద్, జాషువా తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు

### - సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్ ఐపీఎస్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో బందోబస్తును సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., ఇతర అధికారులతో కలిసి ఈరోజు పరిశీలించారు. సీపీ ముందుగా కుత్బుల్లాపూర్ జోన్ లోని మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ఎల్లంపేట మున్సిపాలిటీలోని రావెల్ కోల్ జెడ్పీహెచ్ స్కూల్, ఎల్లంపేట జెడ్పీహెచ్ స్కూల్‌లోని పోలింగ్ కేంద్రాల్లో పర్యటించారు. అనంతరం జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధి లోని అలియాబాద్ మున్సిపాలిటీలో ఉన్న లాల్ గడి మలక్ పేట్ జెడ్పీహెచ్ స్కూల్, అలియాబాద్ ఎంపీపీఎస్ పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా శేరిలింగంపల్లి జోన్ లోని పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపాలిటీలలోని ఇంద్రేశం ఎంపీయుపీ స్కూల్, ఇస్నాపూర్ జెడ్పీహెచ్ స్కూల్, చిట్కూల్ ఎంపీపీ స్కూల్ లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి, భద్రతా పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అలాగే విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. సైబరాబాద్ సీపీ వెంట డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., శేరిలింగంపల్లి డిసిపి సీ. హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., కుత్బుల్లాపూర్ ఇన్ ఛార్జ్ డిసిపి సాయి మనోహర్, ఎస్బీ డిసిపి సుధీంద్ర, క్రైమ్స్ డిసిపి ముత్యం రెడ్డి, డబ్ల్యు అండ్ ఎస్ డబ్ల్యూ డిసిపి సృజన కరణం, పీడీ సెల్ ఏడీసీపీ సత్యనారాయణ, కుత్బుల్లాపూర్ ఏడీసీపీ పురుషోత్తం, శేరిలింగంపల్లి ఏడీసీపీ ఉదయ్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగి రెడ్డి, మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్, మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# బిగ్ బ్యాంగ్ 25లో మూడు అవార్డులను గెలుచుకున్న టెంపెస్ట్




**జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి) :** భారత దేశంలోని ప్రముఖ క్రియేటివ్ ఏజెన్సీలలో ఒకటైన టెంపెస్ట్ అడ్వర్టైజింగ్, బిగ్ బ్యాంగ్ అవార్డ్స్ 2025లో మూడు అవార్డులను కైవసం చేసుకుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోతైన పరిశీలనతో కూడిన, ప్రభావవంతమైన బ్రాండ్ కమ్యూనికేషన్ అందించడంలో తనకున్న పట్టును ఈ ఏజెన్సీ మరోసారి రూపించుకుందని అన్నారు. ఈ ఏజెన్సీ అందుకున్న పురస్కారాలలో సింజెంటా ఇండియా వారి 'హర్ కిసాన్ కా సమాధాన్' బ్రాండ్ ఫిలింకు బ్రాంజ్(కాంస్య) అవార్డు, సింజెంటా ఎన్ కే 25 ఏళ్ల ప్రచారం '25 సాల్ సే సఫల్, ఎన్ కే ఫసల్'కు సిల్వర్ అవార్డు, దేవ్ అండ్ బస్టర్స్ లాంచ్ క్యాంపెయిన్ కు సిల్వర్ అవార్డు ఉన్నాయన్నారు . వ్యవసాయం నుండి , ఎంటర్టైన్మెంట్ వివిధ రంగాలలో అర్థవంతమైన కథనాలను పొందించడంలో టెంపెస్ట్ ఏజెన్సీ సామర్థ్యాన్ని ఈ విజయాలు ప్రతిబింబిస్తున్నాయన్నారు. 'హర్ కిసాన్ కా సమాధాన్' కోసం టెంపెస్ట్ ఏజెన్సీ సింజెంటాను ఒక పరిష్కార భాగస్వామిగా నిలిపింది. ఇది సైన్స్ ఆధారిత ఆవిష్కరణల వాగ్దానాన్ని బలపరుస్తూ రైతుల వివిధ అవసరాలను తీరుస్తుంది. '25 సాల్ సే సఫల్, ఎన్ కే ఫసల్' ప్రచారం భారతీయ వ్యవసాయ రంగంలో సింజెంటా ఎన్ కే.. 25 ఏళ్ల వారసత్వాన్ని వేడుకగా జరుపుకుంది. దేవ్ అండ్ బస్టర్స్ ముంబయి అరంగేట్రం కోసం టెంపెస్ట్ ఆ బ్రాండ్ అమెరికన్ ఆర్కేడ్ శైలిని ముంబయి ఉత్సాహభరితమైన స్ఫూర్తితో మిళితం చేస్తూ 'ఈట్. డ్రింక్. ప్లే. వాచ్.' అనే నినాదంతో ప్రచారం నిర్వహించిందని అన్నారు. తురాబ్ లక్డావాలా ద్వారా స్థాపితమైన టెంపెస్ట్ లోతైన పరిశీలనతో కూడిన కమ్యూనికేషన్ రంగంలో 27 ఏళ్లకు పైగా అనుభవాన్ని కలిగి ఉంది. 'మా అనుభవమే వృద్ధిని అందిస్తుంది' అనే తత్వంతో ఇది పనిచేస్తుందన్నారు.

# ప్రశాంతంగా చేవెళ్ల మున్సిపల్ పోల్స్

- 18 వార్డుల్లో 81 శాతం పోలింగ్ నమోదు
- అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా ఎన్నికలు
- పరిశీలించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్ బాబు





**చేవెళ్ల, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):** కొత్తగా ఏర్పాటైన చేవెళ్ల మున్సిపాలిటీకి నిర్వహించిన తొలి సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. మున్సిపాలిటీ కొత్తదిగా ఉండటంతో అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ సజావుగా కొనసాగింది. మొత్తం 18 వార్డుల్లో ఉదయం ప్రారంభమైన ఓటింగ్ మొదట మందగించినప్పటికీ, మధ్యాహ్నానంతరం ఊపందుకొని సాయంత్రానికి భారీగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 25,371 మంది ఓటర్లు ఉండగా, వారిలో 20,531 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మొత్తం 80.92 శాతం (సుమారు 81 శాతం) పోలింగ్ నమోదైంది. 4,840 మంది ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన 37 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణం నెలకొంది.

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఫ్యూచర్ సిటీ కమిషనర్**

చేవెళ్ల మున్సిపల్ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్ బాబు సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా 16, 17, 18 వార్డుల కేంద్రాలను కమిషనర్ ప్రత్యేకంగా తనిఖీ చేసి అధికారులకు సూచనలు ఇచ్చారు. కొత్త మున్సిపాలిటీ కావడంతో భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, ఓటర్లకు సౌకర్యాలు వంటి అంశాలపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఎన్నికల ప్రక్రియ నిరాటంకంగా పూర్తైంది. మొత్తం మీద చేవెళ్ల మున్సిపల్ ఎన్నికలు ఎలాంటి ఉద్రిక్తతలు, అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగియడం విశేషంగా నిలిచింది.

# ఓటు హక్కును వినియోగించుకున్న అభ్యర్థులు

- ప్రశాంత వాతావరణంలో సాగిన ఓటింగ్









**చేవెళ్ల, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి)** చేవెళ్ల నూతన మున్సిపాలిటీ తొలి సాధారణ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వివిధ వార్డుల అభ్యర్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ కేంద్రాలకు హాజరై ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుంచే పలువురు అభ్యర్థులు, వారి అనుచరులు కేంద్రాల వద్ద కనిపించగా, ఓటర్లు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు సిబ్బందిని మోహరించి శాంతి భద్రతలను పర్యవేక్షించారు. ఎన్నికల అధికారులు కూడా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసి ఓటర్లకు తాగునీరు, క్యూలైన్లు, మార్గదర్శక సూచనలు వంటి సౌకర్యాలు కల్పించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ కావడంతో ప్రజల్లో ప్రత్యేక ఆసక్తి కనిపించింది. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం గమనార్హం. అభ్యర్థులు ప్రజలను అభివాదం చేస్తూ ప్రశాంతంగా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. మొత్తం మీద చేవెళ్ల మున్సిపల్ తొలి ఎన్నికలు శాంతియుతంగా, ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనంగా ముగిశాయి

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి)** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మాధవరావు తెలియజేశారు. రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం పాతల్ చేరు తండా కు చెందిన మెగావత్ కిరణ్ కుమార్(18) కూలి పని చేసుకుని జీవిస్తున్నాడు. ఈ క్రమంలో తన స్నేహితుడు వర్త్య చింటూ ఆటోలో ( టీజీ 09 యు 0582) అబ్దుల్లాపూర్ మెట్టు పెద్ద అంబర్పేట్ ఓ ఆర్ ఆర్ వంతెన వద్దకు చేరుకున్నారు. మెగావత్ కిరణ్ కుమార్ ఆటో దిగి టాయిలెట్ కు వెళ్లేందుకు విజయవాడ జాతీయ రహదారి దాటుతున్న క్రమంలో హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం నిర్లక్ష్యంగా అతివేగంగా వచ్చి అతడిని బలంగా ఢీకొట్టి అక్కడి నుండి వెళ్ళిపోయింది. దీంతో అతని తలకు ఎడమ కాలుకు తీవ్ర గాయాలు కావడంతో స్నేహితుడు చింటూ అతడిని 108 అంబులెన్స్ లో హయత్ నగర్ లోని నీలాది ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం చంపాపేట్ లోని ఓనర్స్ రోబోటిక్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అనంతరం అతను చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందని, మెగావత్ ప్రేమ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై మాధవరావు తెలిపారు.

# అజీజ్‌నగర్‌లో వేర్వేరు పార్టీలకు చెందిన ముగ్గురు యువకులు కలిసి ఓటు వేయడానికి ప్రయాణం



**మొయినాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** ఎన్నికల వేళ రాజకీయ వేడిమి పెరుగుతున్న సమయంలో స్నేహాలు దూరమవుతాయని భావించే వారికి అజీజ్ నగర్‌కు చెందిన ముగ్గురు యువకులు మంచి సందేశం ఇచ్చారు. వేర్వేరు రాజకీయ పార్టీలకు మద్దతుదారులైన ఈ ముగ్గురు స్నేహితులు ఒకే మోటార్ సైకిల్‌పై కలిసి పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి బయలుదేరారు. "నువ్వు ఈ పార్టీ, నేను ఆ పార్టీ" అంటూ విభేదాలు పెంచుకునే బదులు, అభిప్రాయ భేదాలు సహజమని భావిస్తూ స్నేహాన్ని ముందుకు పెట్టారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ అభిరుచికి అనుగుణంగా ఓటు వేయడానికి హక్కు ఉందని, కానీ వ్యక్తిగత సంబంధాలు దెబ్బతినకూడదని వారు తెలిపారు. అజీజ్ నగర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. రాజకీయాలు తాత్కాలికమైనవే కాని స్నేహబంధం శాశ్వతమని ఈ యువకులు తమ ప్రవర్తన ద్వారా స్పష్టం చేశారు,

# చిన్నకామేళాలో కళ్లుగూడలు జాతర ఘనంగా

## కళ్లుగూడలు జాతరలో పాల్గొన్న బీజేపీ నేతలు



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 11.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ వార్డు--07లోని శ్రీ యెల్లమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన కళ్లుగూడలు జాతర వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుక మల్లికార్జున్ , బీజేపీ మహంకాళి జిల్లా ఉపాధ్యక్షులు బి.ఎన్. శ్రీనివాస్, ఏసీపీ రమేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యెల్లమ్మ తల్లి ఆశీస్సులు తీసుకుని, ప్రజల శ్రేయస్సు, ప్రాంతాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ మధ్య జాతర ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. చిన్న కామేళా యువజన సంఘం సభ్యులు ఆహ్వానం మేరకు విచ్చేసిన అతిథులను ఘనంగా స్వాగతించి, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమాన్ని స్థానిక నాయకులు మోహన్, అనూప్, వేణు, మహేష్ స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిగి మున్సిపాలిటీలో భారీ పోలింగ్..

**-77.10 శాతం పోలింగ్ నమోదు**

**18 వార్డులు 38 పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్**

**చెదురుముదురు ఘటనలు, అదుపు చేసిన పోలీసులు**




**పరిగి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీలో బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. సాయంత్రం 5 గంటల వరకు మొత్తం 77.10 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారుమున్సిపాలిటీలోని 18 వార్డుల పరిధిలో 38 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 27,600 మంది ఓటర్లు నమోదై ఉండగా, అందులో 13,815 మంది పురుషులు, 13,785 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఉదయం నెమ్మదిగా ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నానికి వేగం పుంజుకుని 50 శాతానికి చేరుకుంది. అనంతరం ఓటర్లు ఉత్సాహంగా పాల్గొనడంతో సాయంత్రం 5.00 గంటల వరకు మొత్తం 77.10 శాతం పోలింగ్ నమోదైనట్లు కమిషనర్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ వెల్లడించారు. మొత్తం పోలైన ఓట్ల సంఖ్య 21,280గా నమోదు అయింది. ఇందులో పురుషుల ఓట్లు 10,635 కాగా, మహిళల ఓట్లు 10,645గా నమోదయ్యాయి. పురుషుల పోలింగ్ శాతం 76.98% కాగా, మహిళల పోలింగ్ శాతం 77.22%గా ఉంది. మొత్తం పోలింగ్ శాతం 77.10%గా నమోదైంది. ఎన్నికల సందర్భంగా 13వ అలాగే 17వ వార్డుల్లో ఇరు పార్టీల నాయకులు ఓటర్లను ప్రభావితం చేయడానికి ప్రయత్నించారనే ఆరోపణలతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. అయితే పోలీసులు తక్షణమే జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఎటువంటి పెద్ద అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. పోలింగ్ శాతం గణనీయంగా నమోదవడం ప్రజల్లో ఉన్న ప్రజాస్వామ్య చైతన్యానికి నిదర్శనమని స్థానికులు అభిప్రాయపడ్డారు. తుది ఫలితాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## కొత్తపల్లిలో 50 కోతులను పట్టినందుకు వార్డ్ మెంబర్ కు సన్మానం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 11:** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో నూతనంగా గెలుపొందిన 9వ వార్డ్ మెంబర్ జోగు వెంకటమ్మ శ్రీనివాస్ గ్రామంలో కోతులతో పెద్ద సమస్యగా మారి గ్రామంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేయడంతో గమనించిన 9.వ వార్డ్ మెంబర్ జోగు వెంకటమ్మ శ్రీనివాస్ తమ సొంత ఖర్చులతో బోన్ తయారు చేయించి ప్రతిరోజు కొన్ని కోతులను బోను ద్వారా ఇప్పటివరకు 50 కోతులను పటి వాటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సురక్షితంగా అడవి ప్రాంతంలో వదిలేశారు. అలాగే గ్రామంలో ప్రతిరోజు కోతులు గుంపులుగా వచ్చి మనుషులపై దాడి చేస్తూ ఇండ్లలోకి చొరబడి తినుబండారాలను పిండి పదార్థాలను పప్పు ఉప్పులు అన్ని ఇళ్లలోకి చొరబడి తీసుకెళ్తూ గ్రామస్తులను విపరీతంగా గాయపరచడంతో వాటిని బోను ద్వారా అడవిలో సురక్షిత ప్రాంతంలో వదిలేయడం జరిగింది. వీరి సేవని గమనించిన గ్రామపంచాయతీ సర్పంచ్ జంబుల రజిత నర్సింలు, ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్ వార్డ్ మెంబర్ల ఆధ్వర్యంలో వారికి శాలువాతో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డ్ మెంబర్లు కటికే యాదిలాల్, జోగు అలవేలు, కర్నే రాములు, ఎడ్ల రాజేశ్వరి, జంబుల మంజుల, పెంటల చెన్నయ్య మరియు గ్రామపంచాయతీ సిబ్బంది సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## తాండూర్ మున్సిపాలిటీని కైవసం చేసుకుంటాం

**-కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే**

**-అత్యధిక స్థానాలు గెలుచుకుంటాం**

**-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**







**తాండూరు ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి :-** తాండూరు మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చెప్పారు. తాండూరు పట్టణంలోని కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ లో ఏర్పాటు చేసిన 12 వ వార్డు పోలింగ్ భూతులో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించు కున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు మున్సిపల్ లోని 36 వార్డులలో అత్యధిక స్థానాలు గెలుచుకోవడమే కాకుండా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ స్థానాలు కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తాండూరు సొంత గ్రామములో వినియోగించుకోవడం చాలా సంతోషంగ ఉందని చెప్పారు. అదేవిదంగా ప్రతి పౌరుడు కూడ ప్రజాస్వామ్యం కల్గిన రాజ్యంలో ఓటు హక్కును వినియోగించుకోవడం కూడ మనందరి బాధ్యత అని చెప్పారు. తాండూరులో ఎన్నడు లేనివిధంగా ఇంత ప్రశాంతంగా ఎన్నికలు జరుగడం చాలా సంతోషకరమని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు అధికారులు బాగా శ్రమించారని చెప్పారు. తాండూరు మున్సిపాలిలోని 36 వార్డులలో 67.54 శాతం ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## వికారాబాద్‌లో క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిశీలన

**-ఎస్పీ స్నేహ మెహ్రా సూచనలు**



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి11(ప్రజా జ్యోతి):** జిల్లాలో జరుగుతున్న మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా వికారాబాద్ పట్టణంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలైన కొత్తగాడి, అల్లంపల్లి ప్రాంతాల్లోని పోలింగ్ బూత్‌లను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తును సమీక్షించి, ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యేలా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచనలు జారీ చేశారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేవరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఎంసీసీ (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆమె తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి11( ప్రజా జ్యోతి):** వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సందర్శించి ఎన్నికల సరళిని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన పలు కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను సమీక్షించి, పార్టీ నాయకులు కార్యకర్తలతో మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగాలని సూచిస్తూ, ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న పార్టీ ప్రతినిధులకు మార్గనిర్దేశనం చేసి, ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని తెలిపారు. ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

## నూతన బస్టాండ్ ఏర్పాటు చేసిన జిన్నారం సర్పంచ్



**కోటపల్లి ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):** కోటపల్లి మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో నూతన బస్టాండ్ ను ఏర్పాటు చేసుకుని సర్పంచ్ హుస్సేన్ ఉప సర్పంచ్ పూర్ణిమ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ హుస్సేన్ మాట్లాడుతూ గ్రామానికి నూతన బస్టాండ్ ను గతంలో జిన్నారం గేట్ సమీపంలో ఏర్పాటు చేశారు అది ప్రయాణికులకు ఎలాంటి ఉపయోగం లేదు గ్రామం లోపల బస్ స్టాండ్ లేక గ్రామస్థులు వర్ష కాలంలో నానా కష్టాలు ఎదురుకుంటున్నారు ఇంకా రాభోయేది వేసవి కాలం కాబట్టి రోడ్డు మీద కూర్చొని వాహనాల కోసం ఎదురు చూసే పరిస్థితి రాకూడదని గ్రామ సర్పంచ్ గ నేను ఈ నూతన బస్ స్టాండ్ ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ఇదేవిధంగా గ్రామాన్ని మరింత అభివృద్ధిపథంలో ముందుకు నడిపేందుకు అన్నివిధాలుగా కృషి చేస్తామని గ్రామస్తుల సహకారం ఎల్లపుడు ఉంటూ మమ్మల్ని ముందుకు నడిపించడంలో పాలుభాగస్తులుగా ఉంటే. మండలంలోనే గ్రామాన్ని ఉన్నతమైన గ్రామంగా తీర్చు దిద్దుతామని తెలిపారు. నూతన బస్ స్టాండ్ ఏర్పాటు పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్లు గ్రామస్థులు పాల్గొన్నారు.

# తాండూరు మున్సిపల్ పీఠం బీఆర్ఎస్ పార్టీదే

**-28 సీట్లు పక్కాగెలుస్తాం**

**-తాండూరులో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం**

**-తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**



**తాండూరు ఫిబ్రవరి11 ప్రజా జ్యోతి:-** తాండూర్ మున్సిపల్ పీఠాన్ని మరోసారి బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోబోతుందని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం రోజు జరిగిన మున్సిపల్ ఎన్నికల సరళిని ఆయన పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో ఎప్పటికప్పుడు ఎన్నికల ఓటింగ్ పై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలో 28 స్థానాలు టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోబోతుందని చెప్పారు. మరోసారి తాండూరు మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుని చరిత్ర సృష్టిస్తామని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసగించారని విమర్శించారు. తాండూరు లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి పట్టణ ప్రజలు ఓటు రూపంలో తగిన గుణ పాఠం చెప్పబోతున్నారని గుర్తు చేశారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లోనే కాంగ్రెస్ పార్టీ ఖేల్ ఖతం దుకాణం బంద్ కాబోతుందని హెచ్చరించారు. తాండూరు పట్టణ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే ఓటింగ్ సరళి పై బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభ్యర్థులను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఆరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్,తదితరులు ఉన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

**-జిల్లాలో 71.82 శాతం పోలింగ్ నమోదు**

**-కొడంగల్ లో ఓటు హక్కు వినియోగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి11(ప్రజా జ్యోతి):** జిల్లాలో బుధవారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సమన్వయంతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసి, అధికారులు సమగ్ర ప్రణాళికలతో ఎన్నికలను నిర్వహించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో కలిపి 71.82 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 1,70,379 మంది ఓటర్లలో 1,22,360 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపాలిటీల వారీగా పరిశీలిస్తే పరిగి మున్సిపాలిటీలో అత్యధికంగా 77.10 శాతం పోలింగ్ నమోదైంది. కోడంగల్ మున్సిపాలిటీలో 75.81 శాతం పోలింగ్ నమోదైంది. సుమారు 77 వేల పైచిలుకు ఓటర్లు ఉన్న తాండూరు మున్సిపాలిటీలో 67.54 శాతం మంది ఓటు వేశారు. 54 వేల పైచిలుకు ఓటర్లు ఉన్న వికారాబాద్ మున్సిపాలిటీలో 74.35 శాతం పోలింగ్ నమోదైంది. కోడంగల్ మున్సిపాలిటీలో 11,565 మంది ఓటర్ల కోసం 12 వార్డుల్లో 25 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరిగి మున్సిపాలిటీలో 13,785 మంది ఓటర్లకు 18 వార్డుల్లో 38 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. తాండూరులో 36 వార్డులకు 117 పోలింగ్ స్టేషన్లు, వికారాబాద్‌లో 34 వార్డుల్లో రెండు వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన 32 వార్డులకు 76 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కోడంగల్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ ప్రతీక్ జైన్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. అలాగే సంబంధిత ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా పూర్తికావడంతో అధికారులు, ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్.ఉప సర్పంచ్.

**ధారూర్ ఫిబ్రవరి 11( ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో బుధవారం నాడు జరిగిన వివాహ వేడుకలలో గ్రామ సర్పంచ్ కొలి వెంకటేశ్వర్.గ్రామ ఉపసర్పంచ్ మదారి సంగీత యాదప్ప.గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చెనగాళ్ల ఎల్లప్ప.వార్డు మెంబర్ గోపాల్.నాయకులు వెంకటేశం.దమ్మగల్లా రాజు.ఎర్రోళ్ల రాజు.అశోక్.నల్లోల వెంకట్.విజయ్ కుమార్.నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



## బస్టాండ్‌లో ఉపయోగంలో లేని మరుగుదొడ్లు

**ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు.**

**-చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరిన కాంగ్రెస్ నాయకులు ఎండి దావూద్.**





**ధారూర్ ఫిబ్రవరి 11( ప్రజా జ్యోతి)** ధారూర్ బస్టాండ్‌లో నిర్మించిన మరుగుదొడ్లు విని యెాగంలో లేకపోవడం తో ప్రయాణికుల ు మహిళలు తీవ్ర ఇబ్బం దులు ఎద ుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ ుకులు ఎండి దావూ ద్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఈ మరుగుదొడ్లు చాలా కాలంగా మూసివేసి నిరుపయోగంగా ఉండిపోవడం వల్ల ప్రయాణికులు ప్రత్యామ్నాయాల కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు ధారూర్ బస్టాండ్‌ను ఉపయోగిస్తున్నప్పటికీ, ప్రాథమిక సదుపాయమైన మరుగుదొడ్లు ఉపయోగంలో లేకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు,చిన్నపిల్లలతో ప్రయాణించే కుటుంబాలు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు.ఈ సమస్యను అధికారులు వెంటనే గుర్తించి మరుగుదొడ్లు ను తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని ఎండి దావూద్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్ర స్పీకర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుందని ఆయన అన్నారు.బస్టాండ్ అభివృద్ధికి అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కూడా కోరుతున్నారు.

## ఓటు హక్కును వినియోగించు కున్న పట్టణ వాసులు

**-చంటి బిడ్డలతో పోలింగ్ కేంద్రానికి వచ్చిన మహిళలు**



**తాండూరు ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి:-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో పట్టణవాసులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటల నుండి పోలింగ్ స్టేషన్ల వద్దకు తరలివచ్చిన ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరికొందరు మహిళలు ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం చంటిపాపలతో పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించు కోవడం కోసం మా చంటి బిడ్డలతో వచ్చామని చెప్పారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలో సాయంత్రం వరకు కూడా ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ఎన్నికల ముగిశాయి.